ఆంధ్రభూమి వినోదవ్యాసాంతరాష్ట్ర

ఆదివారం 14-3-1976

ఈ వేళ నిశాంతంలో నిద్రలేపాడు శశాంక...

ఈ వేళ శశాంక వచ్చాడు! ఇంత తెల్లవారగట్లే ఎలా వచ్చాడు! నేనూ డాక్టర్ శాస్త్రి, మా శశి యింట్లో ఎవరెవరమో ఉన్నాం. అదో పెద్దపేట ఎక్కడో తెలియదు. అక్కడనివరితో పెళ్ళి. ఎవరి పెళ్ళో మరి! మిగిలిన వాళ్ళేవరో పెద్ద సమూహం ఉంది. సమూహంతోపాటు చిరుచీకటా తారాడుతున్నాయి. వాళ్ళముఖాలు గుర్తు తెలియవు. మాటలు వినిపిస్తుండటంలేదు ఏదో రణగుణధ్వని.....

గలగల నవ్వుతూ, తెల్లని యినుక లాంటి దోసతిపై లేతనీలిరంగు సెల్ల టేటి లాల్చీతో.....నవ్వులతో ప్రవహిస్తూ శశాంక వచ్చాడు. ఎంత హాయిగా, ఏంత సహజంగా నవ్వుతున్నాడు! వస్తూనే నాగుండెలమీద వాలిపోయాడు. అవును మరి మేం చూసుకొని రెండేళ్లయిపోతోంది! అబ్బ ఇప్పుడెంత బాగున్నాడు శశాంక!

శ్యామల వర్ణం అంటే ఎంతఅంద మయిన శరీరవర్ణమో వాడినే చూడాలి.....ఎడమ కనుబొమ్మ ప్రక్కగా చిన్నప్పుడు తగిలించుకున్న దెబ్బ తాలూకుమచ్చ.....నాజూకుగా అర్ధచంద్రాకృతిగా ఒంగి, నిజంగా వాడు శశాంకే అని తెలిపేది! ఎంత అందంగా ఉంటాడు. నవ్వు లా, నాజూకు పెన్నెలల పాటులా, చక్కని కవిత్వంలా!!

వస్తూనే అంత గాడాలింగనం చేసుకున్నాడు! పకపక నవ్వుతూ అంటున్నాడు..."ఈలాల్చీపీడే జ్ఞాపకం ఉందా! రాజమండ్రి సభల్లో....." "ఒసఅగోడవ యిప్పుడెందుకురా!"... "ఆహా! జ్ఞాపకం ఉందోలేదోనని!" అంటూ పకపకా నవ్వాడా శశాంక.

నిజంగా నాకు జ్ఞాపకంలేదు. వాడి ఒంటిమీద ఉంటే దాన్ని నాదని ఎలా అనుకోగలను! వాడి ఒంటిమీద ఏ బట్టయినా అది వాడితోనే పుట్టినంత సహజంగా ఉంటుంది! వాడు రాజమండ్రి సభలనగానే చప్పున ఏవేవో జ్ఞాపకం వచ్చాయి. శశాంక! నేనూ, రామచ, రా.వి. శాస్త్రి, జ్యేష్ఠ, ఉపశ్రీ రాజమండ్రి కాలేజీలోమాకిచ్చినగదిలో ఎంత హాయిగా గడిపాం! ఎలామరచి పోగలం! ఎందుకో తెలియదు, ఆ నాటి ముత్యారదయితలంతా హఠాత్తుగా గదిలోనే కేంద్రీకృతమయ్యారు! జ్ఞాపకం ఉందికదూ శాస్త్రిగారూ! జ్ఞాపకంఉందా జానకి జానీ, జ్ఞాపకంలేదురా ఉపశ్రీ! ప్రక్కగదిలో-పాపకి ఇప్పుడు లేదు. దిగులు లేనితారాపస్వామిగారు! తెల్లగా నాజూగ్గా బంగారుతీగ వెడుకుగడలా ఉండేవారు! అంత నాజూకు మనిషిని హాయిగా విశ్రాంతి తీసుకోనివ్వకుండా కిటికీలోంచి ఏటవాలుగా పెన్నెలల ఉఁదారంగులు తుడుస్తున్న అంతఅంద మైన రాత్రిలో-ఎవరో ఒక ఖండ ముండావాడు ఇనుపగొళ్లతో బాల్చీమీద బరుకుతున్నట్లు, పద్యాలుచదివి ఆయనను బోర్ కొట్టేస్తున్నాడు. ప్రక్కనే మరొక కవుడు ఊరంత గురక పెట్టి నిద్రపోతున్నాడు.....ప్రక్కనే దాట్ రూడుడు, పచ్చేపోయేవాళ్ల జరకర చప్పుళ్ళు..... అదక్కడ సవిసి ఇల కేం నిద్రపోతాడు! సీతారామస్వామి గారిని ఆ కవిత్వపు గురకనుంచి రక్షిం చకపోతే లాభం లేదనిపించింది. మిత్రుల మందిరం కలిసివెళ్ళాం... నేనే అన్నాను..."ఆ దిక్కుమాలిన పద్యాలు చదవడం మానేసారా.లేక మిత్రుల్ని పరిరంగా ఎత్తి క్రింపకు విసిరి కొట్టమన్నారా?" అని అడిగాను శశాంక ఉండబట్టలేకపోయాడు. గల గల నవ్వనారంభించాడు. కాస్సేపటిలో గది అంతా నవ్వుల గలగలలతో వెన్నెల పిన్నాలు చేసింది. ఆ మన్న పోతుమొర్కు కవి నిజంగానే అంత ఎనీమిదుగుతుందనుకున్నాడిల్లిలింది... చటుక్కున మానేశాడు. ఆ మహానీయుడు రెపరో ఇప్పుడు జ్ఞాపకం రావటంలేదు పకపకైనా జ్ఞాపకం ఉందా సైడిపాటి సుబ్బారావుశాస్త్రిగారూ!!

ఆవునవును! రాజమండ్రిలో జరిగిన శ్రీ పాతుమాచి ప్రపంచ తెలుగు మహాసభలు! ఒక గొప్ప తిరునాళ్లు! ఎంతమంది మంచి రచయితలు వచ్చారండీ ఆ సభలకి! అప్పటికి రచయితల్లో స్నేహమూ, సౌహార్దమూ చెడ లేదు. ఇప్పటికి మర్రి అభిప్రాయాల కోసం రచయితలు కంపాలిపోయ్యేలా పట్టుకోలేదు! పండిత పత్రికాలూ, కవి వృషభులూ ఎందరిందరో వచ్చారు. కప్పు గంజుల లక్ష్మీణశాస్త్రి గారూ, దివాకర్ల వేంకటావధానిగారూ ..... ఇంకా అనేక మంది .....

అంత పెద్ద పంతలో ఎన్నిపేర్లని చెప్పను! ఆముక్కమాల్యద లోని పువ్వులవికల శృంగారం గురించో, ఏమిటో దివాకర్ల వారు కట్ల మూసుకుని గంటన్నర మాట్లాడారు. సముద్రం లాంటి సభయావత్తూ అక్షరాలా మూర్ఛాగ్రస్తమైంది! మనం సిగరెట్లు కాల్చుకుంటూ ఎంతో ఎంజాయ్ చేశాం జ్ఞాపకం ఉందా రా. వి. శాస్త్రీ!

ఎక్కడ సమాదాన జరిగినా బ్రాహ్మణార్థానికి సిద్ధవదేవృతి ముత్తిశుకులే దేశంలో ఇంకా బాలా మందే ఉన్నారు. ఇలాంటి వారిని తప్పించుకుని తిరిగే నా లాంటి వాళ్ళెందరమో ఆ సభలకి వెళ్ళాం! అదే మరి చిత్రం!

అప్పుడు శశాంక ఏం చేశాడో తెలుసా? నా పెట్టెతెరిచి, కొత్తగా కుట్టించుకున్న రంగు రంగుల లాల్చీలలో వాడికి నచ్చింది తీసుకుని కిట్టేసుకున్నాడు. చిన్నప్పటినుంచీ వాడికి నాకూ ఒకటే ఒంటి కొలతలు! నాకు నచ్చినవే, సహజంగా వాడికీ నచ్చుతాయి. వాడికి అడ్డేమిటి! ఒకే

సోమ సుందర్

అన్నా నేనిని తీసుకుపోతున్నానురా!' అని చెబితే చెప్పేవాడు. లేకపోతే లేదు. అదంతా బాడీలిల. అందుకే ఈవేళ జ్ఞాపకం చేస్తున్నాడు.

"ఆ తర్వాతఎప్పుడూ నా లాల్చీలు తీసుకొనే లేదు కదూ, శశాంకా!"

వాడు పకపకా నవ్వాడు. "ఆ లాల్చీయిన్నాళ్ళు ఎలా ఉందిరా నీ దిగ్గురిః" అన్నాడు.

"నిన్ను చూడ్డానికే వచ్చానిప్పుడు! అదో ఆవతల బోలెడు పని ఉంది" అంటూ గాఢంగా కౌగిలించుకున్నాడు. వాడి శరీర స్పర్శ చక్కగా మెత్తగా ఎంతహాయిగా ఉంది! ఏ న్ని సార్లు మేమిద్దరం ఒకే మందం మీద కాపలించుకుని పడుకున్నాంకామ.అయినా ఈవేళ వాడి కౌగిలి ఎంతహాయిగా ఉంది.

ఈ క్షణంలో దాపరికం లేకుండా చెప్పేసుకోవాలనుంది. ఇంకెందుకూ దాపరికం? మహాద్వాలా. మన్నికలాలా ఈకలలో కొనికెలా చేరగలవు? పైగా మా కు లమాన్యాలేమిటి? హరిగా చనిపోయిన వాడు శశాంక! సరం తప్పి బ్రతుకుతున్న వాణ్ణినేను! నా చేతులు నరికి తనకూడా తీసుకు పోయాడు తిలక్.....కాళ్ళు రెండూ నరికి సరిగ్గా రెండేళ్ళక్రింద తన కూడా తీసుకుపోయాడు శశాంక! ఒకడు వాకన్న ... వీడు నాకన్నగా తమ్ముడు. తోడుపిడా లేని మొండెంలా బ్రతుకుతున్నాను నేను!

ఎదేళ్ళక్రితం తిలక్ వెళ్ళిపోయాడు రెండేళ్ళక్రితం శశాంక వెళ్ళిపోయాడు.....ఇద్దరూ నలభై ఐదో ఏటనే వెళ్ళిపోయాడు. నలభై ఐదో ఏడు అధునిక కవులకు మహామ్మరిలా తయారైంది. ఇరవై ఆరో ఏడంటే నేను చాలా భయపడిపోయే వాడిని. కీర్తు ఆగిపోయిన వయస్సది. నా అన్న శేషగిరిరావు మంచి కవిత్వం రాస్తూ ఆగిపోయిన వయస్సుది! 'నా కన్నుకు ఇరవై ఆరేళ్ల వచ్చాయన్న సంగతి అది మరవడానికని ఒక శ్మశాన రూంగర రూంలో కొట్టుకు పోయాను! మళ్ళీ నాకు నలభై ఐదో ఏడు వచ్చేసరికి ఏ తుపానులో కొట్టుకుపోయానో గుర్తులేదు.

ఈ వేళ తెల్లవారగట్ల శశాంక వచ్చి నిద్రలేపాడు. అలాగే గాఢంగా కౌగలించుకున్నాడు. ఎన్ని క్షణాలు గడిచాయో తెలియదు. వాడు నాకన్న అయిదేళ్ల చిన్న. నా ఎంతోమిదో ఏడ నా పరిదిలోకి వచ్చాడు. అప్పటికింకా వాడు లాగలు తొడుక్కుంటున్నాడు. ముక్కు లెగిలిస్తున్నాడు. వాడిని పెదికి వాడిలోని కవిని కనిపెట్టి దేనే పట్టుకున్నాను.

ఆ రోజుల్లో వారం వారం కాకినాడ కాలేజీనుంచి పిఠాపురం పారిపోయి వచ్చే వాడిని. ఒక అనాథ బాలిక నాకు ప్రియురాలుగా ఉండేది! తరం నా కోసమే "ప్రేమ లేఖలు" రాశాడని గాఢంగా నమ్మేరోజులవి! అట్టో ఏమి రోజులూండీ అవి ..... ఆ రోజుల్లో దాపరికాలు నాకు శశాంక. కుట్టు పోగులూ వాడూను!

అప్పట్లో పార్వతీశ్వర కవులంటే ఎంతో భక్తి, భయమూను! వారి "ఏకాంతసేవ" నిత్యపారాయణగ్రంథం మాకు. అయినే నాకు ఎంతో చనువు యిచ్చి నాభియం పోగొట్టేశాడు! ఎంత చనువంటే నా పెరి మెర్రి కవిత్వాలన్నీ వాడికి చూపించే వాడిని..... ఎంత ధైర్యం! చిత్రం ఆ రోజుల్లో నాకెంత ఇష్టజనేవన్! అంత చిన్న కుర్రవాడిని చూడగానే-వాడుతప్పక కవి కాగలడని నేనెలా అనుకోగలిగాను వాడ్ని దిగ్గరగా తీసుకుని ఎంతో చనువు ఇచ్చాను. నే నప్పటికి పెద్ద తనం ప్రదర్శించే వాడిని. "నీ పేరేమిటి బాబూ!" అన్నాను. వాడు "సు బ్బా రా వు" అన్నాడు. చీ. ప్రపంచంలో నేను ద్వేషించే పేర్లలో సుబ్బారావనేది ఒకటి! ఒకటి ఏమిటి ముఖ్యమైనది. ఆ పేరు గల ప సు లు గు రె డు గు డు ప్రముఖు ప్రముఖులందే నా కెంత మక్కువో మళ్ళా! నండూరి. వాయవీ. ఆనిశెట్టి! మామ్మా వీళ్లంతా సుబ్బారావులే! వీళ్లంతా నా హృదయాన్ని కదంటు లాగేసుకున్నవాళ్ళే. చిత్రం: "వీడు తప్పక కవి కాగలడనుకున్న కుర్రాడు 'సుబ్బారావు' అయితేనం? పేరు కేముంది. మార్చేయవచ్చు.

ఆవును సరిగ్గా అలాగే మార్చేసాను మాటూరి సౌత్ కేబిన్ తగ్గర ఇసక తిన్నెమీద వేం బాబ్బుని హాయిగా మాటలు పాడుకుంటున్న ఒక సాయం ప్రం ఆకాశంపైద నెలవంక విరిసింది అంతే- "తమ్ముడూ! నీపేరు ఇవాళ నుంచి "శశాంక"రా" అన్నాను అంత అలవోకగా పెట్టిన పేరు ఇంత సార్థకతా ప్రాచుర్యం పొందగలుగుతుం దను కున్నానా!!

ఆపిల్లవాడు నాకు దొరికిన కవి కదా! చక్కగా పోర్టుపాదం చదువు కుంటున్నవాడ్ని పట్టుకుని నువ్వు కవి పిరా నాయనా అంటూ సకెషమలో ఊదరగొట్టి పాడుచేసిన వాడిని నేనే! అంటే హాయిగా బ్రతక వలసినవాడిని పట్టుకుని అర్థాయుష్కుణ్ణిచేసి ఇల వెళ్ళిపోవడానికి కారణం నేనే! నేనేనా ఇంక నాకు శాంతి ఎలాదొరుకుతుంది నిజమే. వాడ్ని కవినిచేసిన పాపానికి నాకీజన్మలో విముక్తి లభించదు!

మెల్లగా రోజూ పార్వతీశం గారింటికివెళ్ళి, సుబ్బారావుని దొంగిలించి పట్టుకు పోయేవాడిని వాడిమీద నా మొదటి ప్రభావం. వాడి చుట్టుపోగులు కత్తిరించి. పొట్లంకట్టి "మీ అమ్మ గారికి ఇచ్చేయి. ఈ వేదన పోగులు మనకి ఉండకూడదు!" అన్నాను. వాడు శలగా చేశాడు.

నాకు వాళ్ళింట్లో బాగా చనువు ఏర్పడింది అంతా నాకుచనువయ్యారు తాయయ్యగారు కేవలం ప్రేమకి మారు పేరు. ఆయన నన్ను ఎంతో ప్రేమగా చూసేవారు. సుబ్బారావుని అంతా తమ్ముడూ అనే పిలిచేవారు. వాళ్ళ అమ్మగారూ అలాగే పిలిచేవారు. అమ్మయ్య. నాకు మంచి రిలీఫ్ ఏర్పడింది. సుబ్బారావు అని పిలవడం మంచి! అది మొదలు హాయిగా "తమ్ముడూ"అని పిలిచేవాడ్ని! వారు నన్ను అందరిలోనూ అన్నా అని పిలిచేవారు. ఒంటరిగా ఉన్నప్పుడు పేరుపెట్టి పిలిచేవారు. ఇంట్లో అందరూ పిలిచినిన్నే నేనూ పిలిచే వాడ్నే — వాడు నిజంగా తమ్ముడే పోతాడని నాకేం తెలుసు. వెళ్ళిపోతూ నా గుండె కండర్ని చీల్చి తీసుకు పోతాడని నాకేం తెలుసు! అప్పటి నుంచి నేను కార్నివ కన్నీటితో ఈ లోకంలోని ఏడుంట లార్చిగలిగాను! ఏ పండులు పండించ గలిగాను! వాడు నాకెంత దూరంలో ఉన్నా "ఈ కవిత వాడు చదివి అనంతిస్తాడు" అనే ఆకోసాతో కవిత్వం రాసేవాడ్ని! ఇంక నేను కవిత్వం రాసేనేమిటి! కన్నీళ్లతో

(మిగతా నేవ పేజీలో)

దైవ నిర్ణయం

—వి. ఆర్. గణపతి

అదేం చిత్రమో కాని, వారం రోజులుగా కాలు బయట పెట్టనిన్ను కంటా ప్రవంతంగా నిప్పులు చిరుగు తోన్న సూర్యు డగిపాడు. అలసట దీర్చుకుందామని గాబోలు, ముఖుల మాటకు చేరి విశ్రమిస్తోన్నాడు. ఆకాశంలో అక్కడిక్కడా మేఘాలు సాయంత్రం పూట మేతమేసి యిళ్ళకి చేరుకునే గేదెల మందల్లాగా మెల్లిగా కదులూ కనిపిస్తున్నాయి. వస్తం వచ్చేలా వుంది.

ఆఫీసులో పెళ్ళగుట్టల్లో, తీరని లెక్కల చిక్కుల్లో ఎడి. నెరిక్కి పేలిపోయేలా వున్న పెడలు చల్లని గాలికి, ప్రశాంత వాతావరణానికి తనూ చల్లబడుతోంది. రోజూ ఆఫీసు వదలగానే యితర పుష్కోగులంతా ఆతంగా యింటికి పరిగెడుతుంటారు. కానీ తనకి మాత్రం ఆఫీసువదలగానే ఆలా పార్కు వరికా నడవటం అలవాటు. అయినా యింటికెళ్ళగానే చల్లగా నవ్వుతూ ఎదురుగా వచ్చే భార్యా పిల్లలూ హూ! లోకంలోని కష్టాల భారమంతా తన నెత్తి పైనే నట్టుం జేస్తున్నట్లుగా పీలయ్యేడు ముకుందరావు. తనచుటూ వున్న ప్రతివనిషీ, ప్రతి వస్తువూ, చివరకు ప్రతి జంతువూ తనను చూచి నేలిగా నవ్వుతూన్నట్లనిపించి నిస్తురో కుంచి చుకుపోతోంది అతగాడికు నవ్వు పాతిక దాటి రెండు మూడేళ్ళు గడిచినా ముకుందానికి పెళ్ళవలేదింకా. దానికి కారణం...

మస్తిష్కంలో చెలరేగుతున్న ఆలోచనల సలలన్నీ కలసికట్టుగా తన కనుల ముందర ఎట్టంగా అల్లుకుని ఎదరగా వచ్చినట్టూ అతనికి దృష్టి గోచరం కానివ్వటం లేదు. అయినా అతని కాళ్ళు అలవాటు ప్రకారం నడుస్తూనే వున్నాయి. అతని కాళ్ళు యిరప్పటేయేళ్ళవి. వాటికున్నదెప్పుడు అర్థ పరిజ్ఞానం నాటిని. వాటికి అతా రంతా చాలా పరిచయం! ఆ రోడ్డుపైన ఏ రాయి ఎక్కడుంటుందో. ఎక్కడ కాలు ఎంత ఎత్తటిస్తే దెప్పి తంబ్లో ఎక్కడ దారి పొలంగాలో ఎగుగా... నగైరాలన్నీ బాగా తెలుసు!

రోడ్డుక్రాసింగ్ దగ్గిర అతివేగంగా వొస్తోన్న స్కూటరు మన హీరో మీద మరణ దాన్ని మర్దెట్టుకోలేకో యిం లో ఏదో చీకిపుడుగుపిన కాకి నట్టుగా పింగగా అరచి. అగి, వెనక్కి తిరిగింది. కొత్త స్కూటర్: కళ్ళు మిరుమిట్లు గొలిపేలావుంది! దానిపై నున్న యువకుడు మరింత అందంగా మెరిసిపోతోన్నాడు. అతని వొంటిపై నున్న సూటు కన్నా సరిపోయేలా హీరో నెలంతా దాకిటి చేసి సంపాదించేది. పాయింటెడ్ షూస్ నల్లటంగేసుకున్న కత్తుల్లా చకచకా మెరుస్తున్నాయి.

హంటుకి అంటిన మన్ను దులుపు కుంటూ లేస్తోన్న ముకుందాన్ని చేయూతిచ్చి లేపి! సారీసారీ! రోడ్డుని క్రాసి జేస్తానని తొందర్లో సీదు వొస్తోంది గమనించ లేదు...

బట్టుకునుండే మిత్ర సమూహం, కళ్ళని మెరిపజేసే లోకపు బాహ్య సౌందర్యం. చీకటిలోని చిరునవ్వులు. తమ్ముపిల్ల కలిగే బుద్ధిప్రాయాలైన సొబగులు యివన్నీ తనని పూర్తిగా లొబరుచుకున్నాయి. లోపల గజ్జుతో విండివుండే వెలగపండు మెరిగి. బాగా, పెరూపంతో బయటికి పగ లించే పిమ్మగులాగా, తనని తీ లోకం కాళ్ళ చేతుల్లో దూరంగా పిరేసేంది. తమ హాకిట్లో ఎప్పుడూ కాపలి గాసే ముక్క గూడా తమకేసి చూడటం లేదిప్పుడు!! టివిస్ ఫ్రాన్సిగానే కాపికి అరిచిపోయేలా రాఘవ! వాడు అడగాలా ఏదా, అనిపాలా సేపట్నుంచి కష్టపడి ఓ ప్రశ్న అడిగేడు ముకుం దాన్ని!

ఓరేయ్! అన్నట్టు మీ దెల్లెలు కనుమ— అంటూ అడుగుతోన్న రాఘవ ప్రశ్న ముకుందం గుండెల్ని పిండివేసింది. ఇరవై మూడేళ్ళ వయసుతున్న యింకా పెళ్ళవని తన దెల్లెలి బొర్వాగ్యాన్ని వీడికి వివరించే తీరాలా! ఓనాడు పూళ్ళో కళ్యాణ మండపం కట్టించి. తన స్వంత ఖర్చుతో వందల పెళ్ళిళ్ళు జరిపి, దర్మదాతగా, దేవుడిగా, పొగడబడ్డ సోమసుందరంగారి అమ్మాయి యివాళ దిక్కు కొరత చేత పెళ్ళి కాకుండా యింట్లో వదుంది! అంటూ వాడి మొదట్లో వాలి యేడవాల్సిందేనా!! ఊహూ!! ముకుందం మనస్సు అంగీకరించలేదు!

అందుకే బాగా నవ్వుతూ 'ఓ... మా తమ్ముడు గురించి కదూ అడుగు తున్నావ్! మూడేళ్ళయ్యింది' దానికి పెళ్ళయ్యి! నీకు తెలియ జేద్దామనే అనుకున్నా! కానీ నీ అడ్రస్సు తెలి యదే!...' వరుసు మాంచి హిందీ ఫిలిం హీరోలాగుంటాడు! లక్షాధికార్ల సంబంధం! దెబ్బ పేలిబ్బాడు కళ్ళం క్రింద! అయినా అలాటి వరుసు లడుంచడం కంటగా కుదిరిన అమ్మాయి పేరా...తన అంతరాత్మ, అసలు చేయ వలసిన పనులకి వకిలంగా చెప్పిన పేరు, రాఘవుడ్నుకట్టిన అబ్బోసాన్ని అణచివేయటం అన్నాడు ముకుందం!!

అంతవరకూ చిరునవ్వుతో కళ కళ్ళాడుతోన్న రాఘవముఖం చేయుడు విందువుల్లో, పిషాచ బ్రాయల్ని కప్పు కుంది! 'ఏ... పంతోపం' అంటూ గబగబాలేచి విల్లు చెల్లించేడు! ఒకేమ్ ముకుందం! చాలా ముఖ్యమైన పని ఏదో ఒకర్ని అర్జంటుగా కలవాలి. మళ్ళీ కలుద్దాం! బాబూ! అంటూ స్కూటర్ స్టార్టు చేసేడు. ముకుందా నికి ఏదో భారం తొలగినట్టయింది. చాలా భయపడ్డాడు రాఘవ యెక్కడ తనింటికొస్తానంటాడోనని!

వారం రోజులు గడిచేయి. ఆఫీసు నించి యింటికి తిరిగొచ్చిన ముకుందా నికి కుచువు ఏదో లేటరొచ్చిందని ఓ కవరు చేతికిచ్చి లోనికి వెళ్ళి పొయ్యింది! ప్రభాకర్ లేదిఅకవరు ఎవరిది వుంటుందా అనుకుంటూనే చించేడు.

వరంగల్

ముకుందం!

నేనుయిక్కడ్నించి నేరుగాకాకినాడ వాడికి నిన్ను కలుద్దామనే వాచ్చేను. కాని ఆలాగ్యదు ఆరుగట్టిన చోట అప్పుట్టం నుంచుంటుందా? పిన్నేను దేస్తయితే ఆరుగుదామని వచ్చేనో. అది వాకంచినంత దూరంలో వుందని నీ జ్ఞానానే తెలుసుకున్నాను. ఊఁహూ! చిన్నప్పుడు నిన్ను కలవడానికి తరుచూ వచ్చేవాణ్ణి 'ఏరా! అప్పుడు ఉప్పు టగా ముద్దుగావుండే కుచువు నాలో అందంగా బలంగా ప్రతిష్ఠించుకుంది. కుచువుతో ఏది మాట్లాడినా ఏదోవింత అనుభూతి కలిగేది.

అయితే నేను చివరిసారిగా మీ యింటికి వచ్చేప్పు క్రింద మా మామగారిపద్ద వున్నప్పుడువచ్చాను అనాడు నువ్వు యింట్లో లేవు నేనాన్నగారు బయటకు వెళ్ళారల్లె వుంది. అప్పుడుకుచువు కనిపించింది. మాట్లో మన్ను ఎవోఎక్స్ట్రాసికి వెళ్ళ వని చెప్పింది. నేను వెళ్ళిన తీసు కుంటున్నప్పుడు కుచువు ఎంతో బాధగా రాఘవా! నువ్వెక్కడున్నా నిన్ను మరిచిపోవుదూ! అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది. అమాయకంగా ఉండే

(మిగతా నేవ పేజీలో)

ఊర్వశీ నరకాసుర సంవాద ఘట్టం విశిష్టత

—ప్రసాదాతి శ్రీధరం

ఆంధ్ర సాహితీ క్షేత్రంలో ఉత్తర హరి వంశం ఒక ఉత్కృష్ట కావ్యం నాదనసోపుడు ఈ గ్రంథకర్త సోపునకు సకలభాషా మాణిక్యం, సాహిత్య రసపోషణుడు, సంవిధాన చక్రవర్తి, నవీనగుణ సనాథుడు అనే బిరుదులున్నాయి. సోపుని రచన శబ్దార్థాలంకారశోభితమై రసస్ఫుటంగా ఉంటుంది. అర్థగాంభీర్యంతో భాసిస్తుంది. సోపున్ని తన ఉత్తర హరివంశం అశ్వాసాంత గద్యయందు "ఇది శ్రీ మదుభయ కవి మిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధ రాధ దనవిరాజి తిక్కన సోమయాజి ప్రణీతం బైన శ్రీ మహాభారత కథానంతరం బున రచింపబడిన ఉత్తర హరివంశ మని పేర్కొన్నాడు. ఈ ఉత్తర హరివంశకావ్యం ప్రథమాశ్వాసంలో నరకాసురవధ ఉంది. ఇందులో దేవరాజును గెలిచిననరకుడు స్వర్గంలో గల దేవస్త్రీ కుచ్చెళ్ళు రాపంది పంపాపించిన పట్టం ఒక అద్వితీయమైన సన్నివేశం.

సురరాజును జయించి నరకుడు రత్నసింహాసనాసీనుడై ఉన్నాడు నిశోడి తెమ్మని ఒకనివిపంపించాడు. అందాలు పండబోసే అమరకాంతలు ఎందరో ఉన్నారు. రంభ, మేనక, తిలోత్తమ నముచ్చున స్థానం అలంకరించినవారే గదా! చక్కని దనాల ఒక్కటు ఆందదు ఉంగా ఒక్క ఊర్వశినే కోరుకుని నరకుని ఆంతర్యం ఏమిటో సామాన్యంగా లోకంలో స్త్రీ లను రాసిక్యంలో నడిపిస్తుంటారు. అందుకే రాసిక్యంలో నరకాసురు డు ఊర్వశి అర్థం చెసుకుంది. లంపరికంగా ఊర్వశి మేటియని తెలిసిన నరకుడు అమెను రావించాడని విదితమౌతుంది.

రాక్షసరాజు ఆహ్వానం అందక ముందే ఊర్వశి నగలన్నీతీసి వేసింది. నీలిరంగు పుష్పమాలను తొలగించింది. మేన అలంకరుగున్న సుగంధాన్నిచుడి వేసింది. మా సి న నీరకట్టుకుంది. ఆమె అధరాలపై సహజ సుందరమైన చిరునవ్వు కరవైంది. ఆమె సభలో నిల్చుంది. నరకుడును ఆమె అలంకారాలు లేకున్నా సాలంకారవతి ఉన్నుకుంది. కుదులలో విరులు తొలగించినా ఆమె తమ్మల్ల నుపు సౌరభాలనే గుబాళిస్తుంది. ఆమె దైత్యుని

లింగంపల్లి రామచంద్ర

కళ్ళకు అందారాశిలా అగుపిస్తుంది.

నరకుడు "ఆమె తోరపు తన్ను దోయిపై దొంగలి తెప్పల దాచి చూపు" పిలిచిందాడు. "అచ్చెరువు కంటబడుంగదిని చిత్తరువో కరువో యనంగ గుండారపు తొప్పుపాలో నవ దం గదిలించుంటేక" నిల్చుం ది. విసర్ప సౌందర్యమో లేదిన ఊర్వశిని నరకుడు గూపు నిల్చిందే. ఆ మె సు చూడగానే దానవేశ్వరుడు ఆమె దొర్కెము నిమురవలెనను పెకొంగను పునరతవలెనను. నేదగలేకు సమం జుల జీఱుగలేలను కోర్కుల చేస్తి తనుల బయలు నరవలెనను. నరకుని స్థైరి ఊర్వశి అర్థం చెసుకుంది.

మన్మథాయత్త చిత్తుడైన నరకునిదూది ఆమె పూచిన లజ్జను వహించింది.

దేవస్త్రీ ఊర్వశి చూచి నరకుడు.

".....

.....బాకళానమం

డాలమలో నమంగదివీ

యంతకపాశి నుబేర యుక్తుడై

తోలుపు లంబడెన్ సకుడు

తోదనె దాగిరి పైత్యభీకలె

ప్రాలు కొలంగ తేమిటికి!

పొత్తుల దానవునీవు తొయ్యతో"

అని పుందలిందాడు. ఆ మె ను గొప్పగా సంబోధించలేదు. మృదువుగ చనువుగ పలకరించలేదు. పరికదా! "నీవు పొత్తుల దానవు" అన్నాడు. తనమాట నిపిపించటంతోనే ఊర్వశి ఎదలో బాధకలికింది. తరువాత నరకుడు "నాకపురంలో మెఱసితిని. నందనవనంలో కేళీవిలాసాలలో తేలితిని. దివ్యకాంతాకరతాల వ్యంత సముదాయ సమీరమును అనుభవించితిని. స్వర్గమునకు నేనే రాజు నైతిని. "నీ కనుబోయివెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండునే" అంటూ "ఏసామ్యు అందు నీ దా నీ ఖ్ర బియంబుల గైకొనుము. నీ యుల్లంబు దెల్లంబుగన్" అంటూ అంతటితో ఆగక.

"కౌంగిటి కానచేసి నొడి కారి తనంబున నిమ్ము దేల్చిరా రాంగొర గాని బాడినయి రామలలో నగుబాటు దేను నీ కేం గలుగంగ సంపదల కేల విచారము వచ్చుగంధి! నీ లోంగిటఁ బొర్వనే యుకియ లోక సుఖంబులు నన్నుఁబొందినన్"

అని పలికినాడు. నరకుడు తనను బ్రగాఢంగా ప్రేమిస్తున్నాడని ఊర్వశి గ్రహించింది. ఆ మె నరకునిని నరకలోనికి. అంతలోనూ ఖండనంలో నరకునితో ఓడి పారిపోయినాడు. ఇప్పుడు స్వర్గం నరకుని ఏలుబడిలో ఉంది. ఆమె ఒంటి. అబలి. బాగా ఆలోచించింది ఊర్వశి. కామాలుడు దైన నరకుని యెదల కపట ప్రేమ నటించి తప్పించుకోవాలని ఆలోచించింది. నరకునిదెడ ప్రేమ నటిస్తూ.

"ఉదురవదో విలాస గుణ సాగర, సాగరమేఖలావనీ పతియగు నీకు నింతులొక బాంధవియో నీ పిటుగోరు పెల్లి నా యతులిత భాగ్య! మింత నిజ మైన గలంగక మున్న పైటనో న్నతి మెఱయంగ వచ్చి యొక నారయినన్ నమస్కారించితే."

అని ఊర్వశి అన్నది అది విని నరకుడు.

"నీ పిటు దూఱ నేరువని నేరమి పెట్టితిగాక యేను నీ దేవతలున్న పీటికడు దెంతును మిండితీకంబు చేతికె"

అని జవాబిచ్చినాడు. నన్ను పిలి పిస్తే నేను రాకపోదునా అన్న ది ఊర్వశి. కాని అతడిచ్చినాడు! "పగవాడట దేవేంద్రుడు! మగువా! నీపతని కొలువు మానిని పట విన్

దగిపుచెడి పిలువఁ బనుచుట

(మిగతా నేవ పేజీలో)

వెనక్కి తిప్పు గురూ! టొర్నాయిస్ మస్కిటో కాయిల్ వేయడం మర్చిపోయాం.

సరదాగా, రాత్రంతా పిక్నిక్‌లో గడిపేందుకు...
టొర్నాయిస్
మస్కిటో కాయిల్
వెలిగించండి, పాడు దోమల్ని తరిమివేయండి.

ఇంకేమన్న నన్ను మీరు అనుకోకపోయినట్లయితే...

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

బలహీన వర్గాల సమున్నతి

మనదేశంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకూ, ఇతర వెనుకబడిన తరగతులకూ చెందిన ప్రజలే సమాజంలో మిగతా అన్ని వర్గాల వారికంటే అన్ని విధాలా వెనుకబడి ఉన్నారు. దేశం మొత్తం మీద షెడ్యూల్డుకులాల వారి సంఖ్య 8 కోట్లు. షెడ్యూల్డు జాతులకు చెందిన వారి సంఖ్య 3 కోట్లు. దేశ జనాభాలో వీరి నిష్పత్తి 22 శాతం. షెడ్యూల్డు కులాలకు చెందిన ప్రజల సమస్యలు షెడ్యూల్డు జాతుల వారి సమస్యల కంటె భిన్నమైనవి. షెడ్యూల్డు కులాల వారు మొత్తం మీద హైందవ, సిఖ్ సమాజంలో ఒక భాగం. వీరు దేశం అంతటా ఉన్నారు. కాగా షెడ్యూల్డు జాతులవారు అలా కాకదాదాపు అంతమంది దేశంలో కొన్ని మారుమూల ప్రాంతాలలో, ఎక్కువగా పర్వత ప్రాంతాలలో నివసిస్తున్నారు. వారికి వ్యవసాయ దారులతో ఆర్థిక సాంఘిక సాంస్కృతిక రంగాలలో ఉండే సంబంధాలు అతి స్వల్పం. కుల వ్యవస్థలో ఒక భాగంగా ఉన్న షెడ్యూల్డు కులాలకు చెందిన ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే సమాజంలో కొన్ని మార్పులు తీసుకొని రావలసి ఉన్నది. వీరు అస్పృశ్యులుగా-అంటే అంటరానివారుగా-దూరంగా ఉంచవలసిన వారుగా పరిగణింప బడుతున్నారు. ఇలా పరిగణించినప్పటికీ వారికి సమాజంలో ఒక స్థానం ఉంటూనే ఉన్నది. కుల వ్యవస్థలో ఒక భాగంగా-పంచమ కులస్థులుగా వారిని సరిగణించడం జరుగుతూ వచ్చింది.

షెడ్యూల్డుకులాల వారూ, షెడ్యూల్డు జాతులకు చెందిన వారూ ఉభయులూ కూడా నిర్వివిషయంలోనూ, ఆర్థికంగానూ బాగా వెనుకబడి ఉన్నారు. షెడ్యూల్డు కులాల వారు అస్పృశ్యులుగా పరిగణింప బడడంవల్ల ఇతర వర్గాల ప్రజలకు, దూరంగా వేరుగా ఉంటున్నారు. వారికి దాదాపు అన్ని జీవనరంగాలలోనూ అభివృద్ధి సాధనకు అవకాశాలు లేకుండా పోయాయి. వీరి స్థితి ఇలా ఉంటే షెడ్యూల్డు జాతుల వారు ప్రధానాహుళ్యానికి-సమాజానికి గ్రామాలకు దూరంగా, వేరుగా ఉండిపోయారు. పలితంగా వారు ఆర్థికంగా వెనుకబడ్డారు. అన్ని రకాల దోపిడీకి వారే గురి అయ్యారు. వారు వ్యవసాయం, అడవుల పెంపకంపై ఆధారపడి ఉంటున్నారు. కొందరు వృత్తి పనులు చేసుకొని, మరి కొందరు ప్రత్యేక నైపుణ్యం అవసరం లేని రోజు వారీ కూలీలుగా పని చేసి జీవిస్తున్నారు. టూకమాలు మరి చిన్నవి కావడంవల్లా, భూమి సారవంతమైనది కాక పోవడంవల్లా, పాత కాలపు వ్యవసాయ పద్ధతులు అవలంబించడం వల్లా, ఎటువంటి నీటి పారుదల సౌకర్యాలు లేకపోవడం వల్లా వ్యవసాయం చాలా తక్కువగా ఉంటున్నది. వీరికి ఋణ సహాయం కూడా జరిగేదికాదు. వీరిలో చాలా మంది ఋణ భారంతో క్రుంగి పోయారు. కొందరు వెట్టి చాకిరీ చెయ్యడం మొదలు పెట్టారు. భూములు అమ్ముకొన్నారు. పడి వ్యాపారులు, నీతి నియమాలు, దయా దాక్షిణ్యాలులేని దుష్టులు వీరిని పీల్చి పిప్పి చేశారు. సరాసరి జాతులకు చెందిన ప్రజలకు ఎక్కడా నిరనివాసం ఉంటూ లేదు. తండుకే వారిని సంచార జాతుల ప్రజలని వ్యవహరిస్తున్నారు. వారు పనుల కోసం, తిండి కోసం, తలదాచుకోడానికి నీడకోసం ఒక చోటి నుంచి మరో చోటుకు తరలి పోతుంటారు. వీరంతా వెనుకబడినవారే.

భారతరాష్ట్రాంగరక్షణలో షెడ్యూల్డు కులాలకూ, షెడ్యూల్డు జాతులకూ చెందిన ప్రజలకు అనేక రకాల రక్షణలు కల్పించేందుకు ఏర్పాట్లు జరిగాయి. పార్లమెంటులోనూ, వివిధ రాష్ట్రాల విధానసభలలోనూ షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల వారి ప్రతినిధులకోసం కొన్ని స్థానాలు ప్రత్యేకించి ఉంచారు. వీరి జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చేరడానికీ, అన్యక్రాంత నివారిందానికీ, [illegible] మరి సంస్థలలో వారికి ప్రవేశం కల్పించడానికి విశిష్ట విద్యా సంస్థలలో సీటు దక్కుటకోవడానికి ప్రత్యేకమైన సదుపాయాలు చేశారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి విశిష్ట చర్యలు తీసుకొన్నారు. దానిని వ్యాపారం-వెట్టి చాకిరీ లేనిదిగా పూర్తిగా మార్చివేశారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన ప్రజలను కల్పించిన ప్రత్యేకరక్షణలను సంబంధించిన అన్ని అంశాలు పరిశీలించి, వారి సంక్షేమాభివృద్ధి పనులపై కృషి జరిగేలా చూచేందుకు ప్రత్యేక అధికారిని నియమించారు. అధికారిని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల కమిషనరు అని వ్యవహరిస్తారు. మొట్టమొదటి కమిషనరేట్ 1950 నవంబరులో నియమించడం జరిగింది.

ఇతర వర్గాల ప్రజలు, వెనుకబడిన వర్గాల ప్రజల మధ్య ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధి విషయంలో వీరు తీసుకున్నవ్యత్యాసాలు తగ్గించడానికి, వెనుకబడిన వర్గాల వారి సాంఘిక న్యాయం చేయడానికీ గతంలో నాలుగు సందర్భాలలో ప్రణాళికల కాలంలో ప్రత్యేకంగా కృషి జరిగింది. గత రెండు సంవత్సరాలలో ప్రణాళికాబద్ధమైన కృషి ఫలితంగా ఈ వెనుకబడిన వర్గాల వారి జీవన ప్రమాణాల స్థాయి పెంపొందింప చెయ్యడానికి సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించడానికి అవకాశం కలిగింది.

మొదటి ప్రణాళిక ప్రారంభం నుంచి నాల్గవ ప్రణాళిక అంతవరకు షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతుల ప్రజల స్థితి గతులు పెరుగు పరచడానికి మొత్తం రూ. 451 కోట్ల 5 లక్షలు ఖర్చు పెట్టారు. ఇంతేకాక మరి కొన్ని సాధారణ కార్యక్రమాలు అమలు పరచడంవల్ల కూడా ఇతర వర్గాల ప్రజలతోపాటు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల ప్రజలకు అనేక ప్రయోజనాలు సిద్ధించాయి. ఇలా ఖర్చు పెట్టిన రూ. 451 కోట్లలోనూ రూ. 200 కోట్లు విద్యావ్యాప్తికీ, రూ. 149 కోట్లు ఆర్థికాభివృద్ధికీ, మరో రూ. 102 కోట్లు ఆరోగ్య రక్షణ, సాంఘిక సేవా, గృహ నిర్మాణ కార్యక్రమాలు అమలు పరచడానికి వ్యయం చేశారు.

ప్రణాళికా బద్ధమైన కృషి ఫలితంగా వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలు పూర్వం కంటె అధిక సంఖ్యలో పాఠశాలలలో చేరి చదువుకొంటున్నారు. చతుర్థ ప్రణాళిక ఆఖరు నాటికి షెడ్యూల్డు జాతులకు చెందిన పది లక్షల మంది పిల్లలకూ, షెడ్యూల్డు కులాలకు చెందిన 80 లక్షల మంది పిల్లలకూ మెట్రిక్ ముందు తరగతులలో చేరిచదువు కోడానికి ఉపకార వేతనాలు ఇచ్చారు. మెట్రిక్ అనంతరం చదువుకొనసాగించడానికి 1950-51లో 2180 మందికి మాత్రమే స్కాలర్‌షిప్పులు ఇస్తే 1974-75లో ఇలా సహాయం పొందిన విద్యార్థుల సంఖ్య దాదాపు 400,000 కు పెరిగింది. షెడ్యూల్డు కులాల వారికి మెట్రిక్, అనంతరం విద్యాధ్యయనం నిమిత్తం 332000 మందికి ఉపకార వేతనాలు ఇచ్చారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు జాతులకు చెందినవిద్యార్థులకోసం దేశంలో వివిధ ప్రాంతాలలో మొత్తం 4500 వసతి గృహాలు నిర్మించారు. ఇంతేకాక వీరికోసం వసతి సౌకర్యం ఉండే ఆశ్రమ పాఠశాలల వంటి సుమారు 300 పాఠశాలలు కూడా స్థాపించారు. విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యాధ్యయనం చేసేందుకు పూర్వం ఏటా తొమ్మిది మందికి మాత్రమే ద్రవ్యసహాయంచేస్తే ఇప్పుడు ఇలా సంవత్సరానికి 21 మంది షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నారు. ఇలా పెద్ద ఎత్తున విద్యావ్యాప్తికై జరిగిన కృషి ఫలితంగా షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాలకు చెందిన ప్రజలలో అక్షరాస్యుల సంఖ్య పెరిగింది. అయితే చదువుకొన్నవారి సంఖ్య పెరిగినందువల్ల వీరిలో విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య కూడా పెరిగింది. ఈ సమస్య పరిష్కరించేందుకు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులను వివిధ ఉద్యోగాలలో చేర్చుకొనే నిమిత్తం శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఆ తర్వాత ఈ కేంద్రాల విస్తరణ జరిగింది. పరీక్షల ముందు శిక్షణ ఇవ్వడానికి 17 కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చేరేవారికి శిక్షణ ఇవ్వడానికి అదు కేంద్రాలు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలలో చేరేవారికి శిక్షణ ఇవ్వడానికి మరో 11 కేంద్రాలు నెలకొల్పబడినాయి. వీటిలన్నింటివల్ల షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతున్నది.

జాతీయం చేయబడిన బ్యాంకులు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన వారికి తక్కువ వడ్డీ, తేలిక పరతులపై అప్పులు ఇవ్వడానికి గాను అనేక పథకాలు అమలు జరుపుతున్నారుండియన్ అయిల్ సంస్థ తమ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకోడానికి వీరికి ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. సూరింట 25 కేంద్రాలు వీరికి కేటాయించడం జరిగింది. భారత ప్రభుత్వ నిర్మాణాలు, గృహనిర్మాణాల మంత్రిత్వశాఖ అమలు పరుస్తున్న పథకం క్రింద సొంత ఇండ్లులేని షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డుజాతులకు చెందిన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం, ఆయా స్థలాలలో ఇండ్లు కట్టుకోడానికి ధన సహాయం చెయ్యడం కూడా జరిగింది. భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికి ఇండ్లు కట్టించి ఇవ్వడానికిగాను పేదియువ్యవసాయ కూలీలకు రూ. 5 కోట్లు కేటాయించింది. ఈ గృహాలనిర్మాణం నిమిత్తం కేంద్ర ప్రభుత్వ నిర్మాణాలు గృహనిర్మాణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇండ్ల స్థలాలు కేటాయించింది. పోషకాహారం సరఫరా కార్యక్రమం క్రింద మురికివాడలలోనూ, ఆదివాసి ప్రాంతాలలోనూ నివసిస్తున్న 11,00000 మంది ఆదివాసులకు ప్రయోజనం కలిగేలా చేశారు. బాగా వెనుకబడిన ఆదివాసి ప్రాంతాలలో వారి ఆర్థికపరిస్థితి మెరుగుపరచడానికి ఎనిమిది ఆదివాసి సంక్షేమాభివృద్ధి సంస్థలు ఏర్పాటు అయ్యాయి.

అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల ప్రజల ఆర్థిక పరిస్థితి క్షీణంగా మెరుగుపరచడానికి ఇతర ప్రజలతో సమానమైన స్థాయికి తీసుకొని రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాంతాలవారీగా ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తున్నారు. సాధారణ అభివృద్ధి కార్యక్రమాల మూలంగా వారికి పూర్వం కంటెఎక్కువ ప్రయోజనం కలిగేలా కూడా చూస్తున్నారు. ఆదివాసులు ఎక్కువగా ఉండేప్రాంతాలలో, జనాభాలో వారిసంఖ్య నూటికి 50 కంటె ఎక్కువ ఉన్నప్రదేశాలలో ప్రణాళికలో భాగంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు పరచాలని ఉద్దేశిస్తున్నారు. ఇటువంటి ప్రత్యేక ప్రణాళికల అమలు నిమిత్తంగా 200కోట్లు అదనపు సహాయం క్రింద ఇవ్వాలని నిర్ణయించారు. ఆదివాసులు చాలా అనాగరికంగా ఉంటూ జంతువుల వేటపై ఆధారపడి ఆహారం సంపాదించుకొంటూ ప్రకృతి గడుపుతున్న వర్గం ప్రజల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు అమలు జరుపుతారు. ఇలా ఆదివాస ప్రాంతాల ప్రజల సంక్షేమాభివృద్ధి నిమిత్తం తీవ్రకృషి జరుగుతున్నది. ఆదివాసులు, వెనుకబడిన తరగతుల ప్రజలు ఆర్థికాభివృద్ధిలో అభివృద్ధి సాధించడానికి కేంద్రప్రభుత్వము, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సుమారు 125 పథకాలు రూపొందించి అమలు పరచడానికి పూనుకొన్నారు.

ఈవేళ నిశాంతంలో నిద్రలేపాడు శశాంక...

(3వ పేజీ తరువాయి)

లేటు రూపాన్ని ఉతుక్కుని ఆరవేసు కోవడంతప్ప. ఇంక ఎవరికోసం రాయను కవిత్వం!

గొప్ప జీవిత్కవి ఫ్రెడరికో గార్సియాలోర్కాని దుర్మార్గులు స్పెయిన్‌లో బ్రాడిడ్ రాజధానిలో పిట్టి కుక్కలను కొట్టినట్టు దాదాపు చంపేశారు. అప్పటికి పాబ్లోనెరూడా స్పెయిన్‌లోనే ఉండేవారు. లోర్కా నెరూడా కన్నా ఆరేళ్లు పెద్ద. అయితేనేం అతనే ఇతని ఊపిరి; సహిత ప్రాణం; ఇస్పాపేపను; జీవన ఆహారి! ఈ దుర్మరణం వార్తను విని నెరూడా పరిగెట్టుకుంటూ అక్కడికి వెళ్ళాడు. దిక్కులేకుండా పడిఉంది శవం!

అప్పుడు నెరూడా అంటాడు. "అన్నా! నీకోసం నేను ఏకాంత కుటీరంలో ఈ మృత్యు గీతితో వెక్కి వెక్కి ఏడవ గలిగితే-నాకళ్లు రెండిటినీ బాకుతో పెకలించి నేనే మ్రింగేయ గలిగితే-నిజంగా నీవలెనే చేసి ఉంటే వాడిని! నువ్వు నారింజ పెట్టు పిల్లగ్రద్దే నిశ్శబ్ద కొకిలవాన్ని. అన్నా! నీ కవితా కంఠంతప్ప ఏది ప్రతిధ్వనించగలదు! నీ కవిత్వంలో తప్ప ఇంక ఎక్కడి పిసిపిస్తాయన్నా ఆర్తనాదాలు! నేడు నీకోసం హాస్పిటలు, పీలం రింగులతో మస్తాలు చేస్తున్నారు బాబ్జ.....గాయపడిన అప్సరసలు కొత్త హంస తూలికలలో అలంకరించు కుంటున్నారు. కోధనపు రాత్రుల కోసం మత్స్య కన్యలు కొత్త పొలుసులు కీలించు కుంటున్నాయి! సముద్ర ఉపులు ఆకాశం కాలకెగ బ్రాకుతున్నారు. నేస్తం. నీ మరణానికి ఎంత సంబర పడుతోందో లోకం! తనుమించిన నీచ వృక్షం దుమ్ములో నీవు పరిచి. దిగంతాలను ఒణికించేటట్టు, తు పాసులా నువ్వు గట్టిగా నవ్వి, నువ్వు గొంతెత్తి వాడు తూంచే లోకం గజగజలాడేవి! రక్త దమనులు ఒణికిపోతేవి! నువ్వనే మాధుర్యం కోసం బావగలిగితే నేను హాయిగా చావడానికి సిద్ధమే! ఎర్ర సముద్రాల తీరాన హాయిగా మరణిస్తాను." అంటూ అలా అలా కవితా తరంగాలనుత్తుంగం చేస్తూ ఆమర కవి నెరూడా ఎంత గొప్ప పద్యం రాశాడు.

తమ్ముడూ శశాంకా! నేనూ నీ గురించి అంత గొప్ప కావ్యం రాయ గలిగితే.....అలాటి కవిత రాసి నందుకు ప్రతిఫలం మరణమే అన్నా సరే. హాయిగా చిరునవ్వుతో అహ్వానింపగలిగే వాడివి.

నెరూడా మహాకవి! జలామరణాల నెరుగుదు! అతనా అపరాజిత మహాకవి నోట కన్నీళ్ళతో ఈ ఒడ్డు నున్న వాడి యిసుకతో పిచ్చి పిచికగూళ్లు కట్టుకుంటున్నాను! అవతలిఒడ్డునుంచి నువ్వు హాయిగా చంద్రోదయంలా నువ్వుతూ చేతులెత్తి పిలుస్తున్నావు.

(మార్చి 8 వ తేదీనాడు శశాంక వర్ధంతి జరిగింది.)

ఈ వారం గ్రహబలం

(4వ పేజీ తరువాయి)

స్థాయి. మీ బంధువర్గానికి మీరీవారంలో ఏదో సహాయగ్రహదంవల్ల వారి నుండి మెప్పును గొంటారు. మీ ఆర్థిక స్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ప్రయాణాలు కొద్దిగా క్రమ కలిగించినా ప్రయోజనకరంగానే ఉంటాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనడానికై నిరంతర కృషి చేయవలసి యుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4, శ్రవణం, ధనిష్ఠ1,2 జనవరి 14 - ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి):-

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలావాగం విజయవంతం కాగలుతాయనే చెప్పవచ్చు. ఈవిషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగంలో చేరిపోయే అవకాశం ఉంది. మీ కుటుంబ వ్యవహారాలు మీకెంతో మనశ్శాంతినీ, ఉత్సాహాన్ని అందజేయగలుతాయి. మీ ఆర్థికస్థితి మీకెంతో సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా అంతకుమించిన ఆదాయం మీకు లభిస్తూ ఉండడంవల్ల మీ విలువలు హెచ్చుతాయి. శుక్ర శనివారాలలో మీ కేవైనా శుభవార్తలందే వీలున్నది.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 ఫిబ్రవరి 15-మార్చి 14 మధ్య పుట్టినవారికి):-

ఆది సోమవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలుతాయి. మిగతా రోజులు మీ కంతగా అనుకూలించకపోవచ్చు. అందువల్ల మీరీవారంలో ఏముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్నవాటిని ఆది సోమ వారాలలోనే ముగించివేసే ప్రయత్నం చేయడం మంచిది. ఉద్యోగాలలో ఉన్నవారు తమపై అధికారుల మెప్పును పొందుతూనే ఉంటారు. మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరేమీ విలువచేసుకొనే వీలుండకపోవచ్చు. ప్రయాణాలు క్రమ కలించినా ఏకొంతయినా సత్ఫలితాన్నే ఇవ్వగల్గుతాయని ఆశించవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15-ఏప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

మీ కృషికి తగిన సత్ఫలితాలు లభిస్తూ ఉండడంవల్ల మీకే విషయంలోనూ అసంతృప్తి కలుగదనే చెప్పవచ్చు. సోమ మంగళ వారాలలో మీ చేతికి ఆర్థికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువ చేసుకొనే అవకాశం లేకపోవచ్చు. ఉద్యోగాలలో ఉన్నవారు తమపై అధికారుల మెప్పును పొందడానికై శ్రమించి పనిచేయవలసి యుంటుంది. వృత్తివ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనేఉన్నవాటిని మీరు సకాలంలోనే పరిష్కరించి వేయగల్గుతారు. ప్రయాణాలు కొంత క్రమ కలిగించినా ప్రయోజనకరంగానే ఉంటుందని ఆశించవచ్చు.

దైవనిర్ణయం

(3వ పేజీ తరువాయి)

ఆ అమ్మాయిలో అంత చొరవకలగటం నన్ను ఆశ్చర్యపరచింది. నేను 'ఎప్పటికన్నా, ఓనాడు నిన్ను తప్పకుండా నాదాన్ని చేసుకుంటాను' అని మాటిచ్చి వచ్చేశాను.

మొన్న యిక్కన్నించి బయలుదేరుతుండగా ఈవిషయాన్ని మామరదలు నుండరికి చెప్పి బయలుదేరాను. ఆమెతో నామాటల్ని చెప్పినప్పుడు నవ్వి "ఇప్పుడా అమ్మాయికి పిల్లలు గూడా కలిగుంటారు! ప్రేమించాట్ల ప్రేమ! చేతిలో వున్నదాన్ని విడిచి ఎగిరేదాన్ని ఆశిస్తున్నావు సుమా!' అంటూ 'అసలు నీకు నేనంటే యిష్టం లేదని నేరుగా చెప్పరాదు! యెందుకా లేని పోని సాకులు!' అని యేడవసాగింది. నే నామెని ఓదార్చి 'ఓపేళ కుదుపుకి వివాహమై, నాకందని స్థితిలో వుంటే నిన్నే పెళ్ళాడితాను! ఊర్కో!' అంటూ హామీ యిచ్చి ఓదార్చి వచ్చేసాను. నా మాటని నిల్బుకుందామని పుట్టెడాశతో బయలుదేరిన నాకు ఆశాభంగమైంది. "లక్కియిస్ గాంబ్లింగ్, అన్ లక్కియిస్" అన్నట్టుగా.

నిన్నటి రోజునే నాకూ, సుందరికీ యిక్కడ వివాహం జరిగింది! నీకు ముందుగా తెలియనందుకు క్షమించు!

అందుకే గాబోలు పెద్దలంటారు "మ్యారేజెస్ ఆర్ మేడ్ యిన్ హెవెన్." అని!

వెలమ

రామన

ఉత్తరాన్ని చదివి ముగించిన ముకుందానికి కాళ్ళకింద భూమి కదుల్తున్నట్లు, గుండెల్లో ఎవరో బాంబు వేస్తున్నట్టు అనిపించింది. లోకమంతా మసగ్గా తనకేసి వకాలు...వకాలున...చెవులు చిల్లులు పడేలాగా నవ్వటం వినిపిస్తోంది.....

ఊర్వశీ నరకాసుర సంవాద ఘట్టం

(3వ పేజీ తరువాయి)

మగతనమే? యిట్టిలంజెమాటలుగలవే" అని సభలో ఊర్వశిమీద అక్షేప వాక్కులు ప్రయోగించాడు. నరకుని పలవు సుకుమారమైంది కాదు. అతని గుండెలో మూర్తీభవించింది అత్యధికమైన కామప్రవృత్తి అతని మెదడులో నిండుకున్నది వట్టి నీచభావం. నరకుడు కేవలం కామకళతోనే తనను రావించాడని ఊర్వశి ఊహించుకోగల్గినది. నరకుడు తన యెడ ప్రయోగించిన వచో ధోరణికి ఊర్వశి వ్యథతో సలిగి పోయింది. నరకుని విధానం ఆమెకు బాగా అర్థమైంది. కామకుడైన రాక్షసరాజుతో వ్యంగ్య ధోరణిలో సంభాషించింది. మన్మథాయతచిత్తుడైన వాడు ఊతీరును అర్థం చేసుకోలేడని ఊర్వశి భావించింది.

నరకుడు తనను లంజెమాటలనుట విని కోపావేశ పరవశురాలైన ఊర్వశి తన క్రోధాన్ని పైకి ప్రకటించకుండా లోలోన దాచుకొని మృదు మధురంగా సమాధానమిస్తుంది:- "లంజయు నాదునను పిమ్ము లావున నీ పదరేంద్రు గెల్చిన న్నుంజెఱవట్టి తెమ్మని వినోదము చేసితిగాక చిత్త మె ల్లంజెడి యుండ పిత్తయెడ లంజ విచేరునె? చిల్కవోయి నం బంబర మేమనేయి? రస కంగము సంగతిలోన మెత్తురే." "నవ్వుల మాటలో నిజమె నాకమిలోన ననేక కన్యకలే మవ్యపుం దీగెలం దెగుడు మానినులుండిగ సంతినెన్నదో ఆస్వన మమ్ముకొన్న గిర పానిని నమం గవయం దలంచితే పువ్వులు వేయుకైన గడి పోయిన వాళ్ళ మురువంగ వచ్చునే?"

నరకుని గుండెలో రేకెత్తి విస్తున్నది కామోద్రేకం! ఊర్వశి లో నరకుని యెడ ముడుచుకుంటున్నది. విరక్తి భావం. ఈ యిరువురినడుమ లతలు అల్లుకు పోలేవు. ఇక్కడ ఎవ్వరి ప్రేమకుగాని, మైత్రిని స్నేహానికాని చోటులేదు. కామాంధకారంలో చిక్కుకున్న నరకుని హృదయాన్ని మార్చివేయడానికి ఊర్వశి ప్రయత్నించాలి. మంచి మనసుంటే మనిషి వివేకంతో ఉంటాడు. నరకునిలో వివేకం కలికానికైనా లభించదు. అతనిలో మిగిలిన్నది ఒక్క కామం మాత్రమే. కామాంధుడైన వానిచే స్త్రీ ఏపనైనా చేయిస్తుంది. స్త్రీ హాయిలు, ఒంపు సొంపులు, తీయని మాటలు, అధరాలపై నర్తించే చిరునవ్వులు, కనుదెవ్వల కవ్వింపులు చూచి ముగ్ధుడు కాని మగవాడుంటాడా? ఊర్వశి నరకుని ఓరగా చూచింది. ఇలా అన్నది. "కరమరోదెపె నీవతని సంపదకు కంతకు రాజుపైతిత వృత్తుర విలాసినీ గణమ సంతత సేవ యొనర్చు నీ మనో హితముగ నింక నేనను నెంతటి దాన మహిన్ మహామునుల్ క్రతువులు సేయుచోటి కధికారిగాని కొలంత యేటికిన్?"

"యాగకులు యజ్ఞభాగ (బాజిషు)ని" చేయాలి. అప్పుడు నేను "బాధ్య సౌర్యవ్యాపారి రాజు"ను చేస్తానని మాట యిచ్చింది. అది విని నరకుడు "యాగ భాగ (బాజిషుడను" కానిచో త్రిపుర కాంతలు కవ కవ మంటూ నవ్వుతారని ఊర్వశిని విడ్కోలిచి వెడలి పోయాడు. అప్పుడు నరకుని లోని కామోద్రేకం సశించి పోయింది. అధ్వరలాగానికై వెడలి పోయాడు. నం విధాన వక్రవర్తియైన సోమన ఊర్వశీ నరకాసుర సంభాషణ మట్టాన్ని ఎంతో నేర్పుతో వ్రవర్తించాడు.

ఊర్వశీ నరకాసురుల మధ్యసాగిన సంభాషణ రసవత్తరంగా సాగింది. ఊర్వశీ చతురవచోవిలాసినీ! చాతుర్యం చక్కగా ప్రదర్శించింది. కాను చతురయేకూడా నరకుని "చతుర విలాస"ని సంబోధించింది. నరకుని మురిపించింది; మరపించింది; దూరం పంపించింది! చాతుర్యం చూపించి రాక్షసుని బారి నుండి తప్పించుకుంది.

ప్రబంధాలలో మనుచరిత్రం రసికులను ఆకర్షించడానికికారణం ద్వితీయార్థంపైనట్లుగా నాచన సోమన్న కావ్యాన్ని పేరికులు పఠించదే కలదు రించడానికి కారణం, అతనిలోని కవితా గుణాలెట్టువి. ఈ ఊర్వశీ నరకాసురుల సంభాషణాన్ని చదువు కొని మని మునిగి నవ్వుకోనడానికే

ఏమైనా నాచన సోమన్న ఉత్తర హరివంశంలో ఈఊర్వశీ నరకాసుర సంవాదం ఒక ఉజ్జ్వలఘట్టం. నాచన సోమన్న రాసిక్యం చక్కగా నాలను కొలాలు ఉండడానికి పద్యాలు చాలు.



ఉచిత సలహా

ప్రత్యేకశిక్షణగల డాక్టర్ పిలు. నరముల బలహీనత మరియు సెక్స్ సమస్యలకు డాక్టర్ ఎస్.కె.ఎం. చౌదరిని సంప్రదించి వారి చికిత్సను పొంది సహజసిద్ధ జీవితాన్ని ఆనందించండి!

మోడరన్ క్లినిక్

సిటీబస్‌స్టాండ్ ఎదుట, గౌలిగూడ, హైదరాబాద్

వస్త్ర ఫ్లోర్. హాలీవుడ్ రెస్టారెంట్ పనివేళలు: ఉదయం 9 నుండి 1 గంట, సాయంత్రం 4నుండి రాత్రి 8గంటలవరకు ఆదివారాలు తెరిచే వుంటుంది.

ఎ. పి. పి. ఎస్ సి. గ్రూప్ iv సర్వీసులు

1957 నుండి ఇప్పటివరకు గల అన్ సాల్వ్‌డ్ పేపర్లు

ధర రు. 4.50 (పోస్టేజికి ఒకరూపాయి అదనం)

ముందుగా పూరి పైకం చెల్లించండి రాష్ట్రంలోగల అన్ని పుస్తకాల షాపులలో లభిస్తాయి. సోల్ డిస్ట్రిబ్యూటర్లకు వ్రాయండి.

బాలాజీ బుక్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ

ఆర్యసమాజ్ మందిర్ ఎదుట సుల్తాన్‌బజార్ హైదరాబాద్-500027.

(Khan & Sons)

[illegible] పొందండి

[illegible] ఆర్యుర్వేదానికి [illegible] పరికరాలతో [illegible] చేయబడును. [illegible] బలహీనతకు [illegible] నుండి ప్రత్యేకించిన డాక్టర్ [illegible] (డిజిస్టర్డ్) సంప్రదించి కోల్పోతనశక్తిని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకునే సమయము: ఉ॥ 9.00 గం॥ నుండి 1.00వరకు సా॥వ.00గం॥ నుండి 8.00వరకు

రాయల్ డిస్పెన్సరీ

సవరింగ్ టాకీస్ ఎదుట, హైదరాబాదు డిస్పెన్సరీ ఆదివారమురోజు పనిచేయును





కమ్మని పరిమళాలకి ఉపయోగించండి.
జె.ఎం.జె. అగర్ బత్తి వ